# తారణ నామం - మిశ్రమ ఫలితాల తోరణం

సంవత్సరాన్ని లెక్కించడంలో క్రీస్తు శకం, శాలివాహన శకం, ఫసలీ - హిజరీ మున్నగు ఎన్నో పద్ధతులు న్నాయి. ముఖ్యంగా వింధ్య పర్వతాలను హద్దుగా చేసుకొని, ఉత్తర భాగాన ఒక పద్ధతి, దక్షిణ భాగాన రెండు పద్ధతులు స్థిరమైనవి.

జ్యోతిశ్శాస్త్రం జాతక భాగం, ముహూర్తభాగం, సిద్ధాంత భాగం అని స్థూలంగా మూడు విధాలుగా వర్గీకరించారు. సిద్ధాంత భాగం గణిత భాగం. దీని ననుసరించి - తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలనే 5 అంగములుండే పంచాంగం ఏర్పడింది.

వింధ్యకు ఉత్తర భాగాన బార్హస్పత్య మానము కలదు. బృహస్పతి రాశి సంచారాన్ని బట్టి పౌర్ణమి నుండి పౌర్ణమి వరకు ఆ మానము లెక్కిస్తారు.

ఇక దక్షిణ భాగాన చాంద్ర మానము, సౌరమానాలు వ్యవహారంలో వున్నాయి. చాంద్రమానం అనగా చంద్రుని గతిని బట్టి ఏర్పడినది. శుద్ధ పౌర్ణమి నుండి అమావాస్య వరకే మానము లెక్కిస్తారు. మనకు ఈ మానమే వ్యవహారమైనది. సూర్య సంబంధమైన సంచార క్రమాన్ని బట్టి ఈ సౌరమానం ప్రారంభమై మద్రాసు నుండి దక్షిణ దేశాన వ్యాప్తి చెందింది.

రవి (సూర్యుడు) సంచారాన్ని అనుసరించి గ్రహాలు, నక్షత్రాలు మొదలైనవి తమ తమ గతులను పొంది కాల గతిని నడిపిస్తున్నాయి. వాతావరణాన వీటి ప్రభావం చాలా ఎక్కువ.

ఉగాది అనగా యుగాది అని కాదు 'ఉదు' అనగా నక్షత్రాల గమనాన్ని బట్టి ఏర్పడినదని కొందరు తమ తమ అభిప్రాయాలను పలు విధాలుగా వివరించారు. ఒక్కొక్క యుగంలో ఆనాటి ధర్మాలను, వ్యవహారాలను అనుసరించి ఉగాదులు అనేక విధాలున్నా - కలి యుగాన మాత్రం చైత్రశుద్ధ పాడ్యమి నాడే ఉగాదిని జరుపుకోవాలని మహ ర్షులు నిర్ణయించారు.

**రాజకీయాల్లో ఊహించని మార్పులు, రాష్ట్రంలో కరవుతో ఆహార కొరత, వస్తువుల ధరలు పెరిగినా శుక్రగతి మూలంగా ప్రజలు సుఖలాలసులై వుంటారు**

పంచాంగాన్ని సంపూర్ణంగా వింటే ఆయురారోగ్య, సంపదలు కల్గి జీవితం సుఖమార్గాన ప్రయాణం చేసే అవకాశం వుంటుందని ప్రాచీనులు చెబుతారు.

ప్రభవ నుండి అక్షయ వరకు గల అరువది సంవత్సరాల క్రమంలో తారణ నామ సంవత్సరం 18వది.

సంఖ్యా శాస్త్రాన్ని పరిశీలించిన అంశాలను బట్టి వారి వారి జనన తేది, నెల, సంవత్సరాలను కూడగా 3, 9, 12, 18, 24 ఇట్లా సంఖ్య వచ్చిన వారికి ఈ సంవత్సరం 90పాళ్ల చాలా బాగుంటుంది.

తేది 21.3.2004 ఉగాది. తారణ నామ సంవత్సరం చైత్రశుద్ధ పాఢ్యమి ఘ54-05విఘ; ఆదివారం ఉత్తరాభాద్ర నక్షత్రం ఘ40-18విఘ. శుక్లనామ యోగము, నింస్తఘ్నకరణము.

## సంవత్సర అధికారవర్గం

రాజు - సూర్యుడు (రవి); మంత్రి - కుజుడు; సేనాధిపతి - కుజుడు; సస్యాధిపతి - శుక్రుడు; ధాన్యాధిపతి - గురుడు; అర్ఘ్యాధిపతి - కుజుడు; మేఘాధిపతి - కుజుడు; రసాధిపతి - రవి; నీరసాధిపతి - శుక్రుడు. పైవారిలో శుభ ఫలం ఇచ్చేవారు తక్కువగా వున్నారు. అట్లే ఉపనాయకులలో శుభుల కంటే పాపులే ఎక్కువ.

చాంద్రమానం వల్ల ఈ సంవత్సరాన్ని తారణ అని, బార్హస్పత్యమానం వల్ల - హేమలంబి అని, గురూదయాబ్దంచే ఫాల్గుణాబ్దయని పిలుస్తారు. వేద సంబంధంగా ఇదావత్సరమంటారు. ఈ సంవత్సరం వస్త్రదానం వోష శుభఫల మనవచ్చు.

## జగల్లగ్న - వర్షలగ్నాలు

జగల్లగ్నం తుల - లగ్నాధిపతి శుక్రుడు; ధనాధిపతి కుజుడు. వీరికి అష్టమ స్థితి; రాజ్యాధిపతి చంద్రుడు సుఖస్థితి; చతుర్థ పంచమాధిపతి శనికి భాగ్యస్థితి; లాభాధిపతి రవి ఉచ్చంలో; భాగ్య-వ్యయాధిపతి బుధుడు కలసి సప్తమ కేంద్ర స్థితి వల్ల - ఉన్నత స్థాయి వ్యక్తులకు ఆరోగ్య భంగం, వైద్య సేవలు, చంచలమైన మానసిక స్థితి ఉంటుంది. వ్యవసాయ విషయాలు కొన్ని చోట్ల అభివృద్ధిగా కనిపించినా, మరికొన్ని చోట్ల అభివృద్ధికి ఆటంకాలుగా కన్పిస్తాయి. ప్రజలు చాలా వరకు మానసిక బలహీనతలకు కారణమైన శృంగార, వినోదాలనాశ్రయిస్తారు. మతకలహాలుంటాయి. సుంగధ ద్రవ్య వినియోగాలు, వస్త్రాలు, బంగారం, ధాన్యం, ధన వ్యయం విశేషంగా వ్యవహారంలోనికి వస్తాయి.

వర్షలగ్నం ననుసరించి లగ్నం మకరం. అధిపతి శని షష్ఠమందు వుంటాడు. పంచమ రాజ్యాధిపతి శుక్రుడు సుఖస్థితి; చతుర్థ లాభాధిపతి కుజుడు

**ఉగాది పంచాంగం**

**నేలనూతల శ్రీనివాసమూర్తి**

శుక్రునితో చేరి పంచమమందుండుట, రవి, చంద్రులు తృతీయ స్థితి, షష్ఠ భాగ్యాధిపతి బుధుడు నీచస్థితి, గురుని అష్టమ స్థితి వల్ల దేశ పరిస్థితులు అస్తవ్యస్తంగా వుండి, ప్రజలకు సన్నిహితంగా మెలగలేక అస్థిరత్వంతో చాలా వరకు ఊగిసలాడుతుంటారు. విద్యుత్, జలవివాదాలు తీవ్ర సమస్యలవుతాయి. రక్షణ శాఖ తీవ్రంగాపని చేసి భద్రతను చాలా వరకు కాపాడుతుంది. మెరుపులు, ఉరుములు, పిడుగులతో వర్షపాతం చాలా చోట్ల భయాన్ని కల్గిస్తుంది. వాహన ప్రమాదాలధికం. వ్యాపారులు మెలకువతో మెలగనిచో కొంత మనోవిచారం, అనేక సమస్యలకు లోనవుతారు. ఎండలు ఎక్కువ. నీటి వనరులు తగ్గుతాయి. రొయ్యలు, చేపల వ్యాపారస్తులకు లాభకరంగా వుంటుంది. అధిక ధరలు, ఆహార ధాన్యాల తగ్గుదల, అధికారుల ఊరడింపులు ఎక్కువగా వుంటాయి. విదేశీ వ్యవహారాలు చాలా అభిప్రాయభేదాలతో వుంటాయి. విలువ కల్గిన వస్తువులకు స్థానభ్రంశత, చోరబాధలుంటాయి.

| రాశులు | ఆదాయ, వ్యయాలు | గౌరవ, అవమానాలు |
|---|---|---|
| మేషం | 02-14 | 5-7 |
| వృషభం | 11-05 | 1-3 |
| మిథునం | 14-02 | 4-3 |
| కర్కాటకం | 08-02 | 7-3 |
| సింహం | 11-11 | 3-6 |
| కన్య | 14-02 | 6-6 |
| తుల | 11-05 | 2-2 |
| వృశ్చికం | 02-12 | 5-2 |
| ధనుస్సు | 05-05 | 1-5 |
| మకరం | 08-14 | 4-5 |
| కుంభం | 08-14 | 4-5 |
| మీనం | 05-05 | 3-1 |

మొత్తం మీద పశుసంరక్షణ, దైవభక్తి, దేశాభివృద్ధికై పట్టుదలతో పూనుకొనడంతో ప్రజలు, అధికారుల మధ్య కొంత సమన్వయం ఏర్పడి సుభిక్షమై (గురు స్థితి బట్టి) ఉంటుంది.

చాంద్రమాన తారణ సంవత్సరమందు కొంత వరకు పంటలు సరిగా పండడం, కుటుంబ సుఖం, అన్యోన్య మైత్రి వుంటుంది. బార్హస్పత్యమాన హేమలంబి సంవత్సరమందు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అన్యోన్య సహకారం వుండదు. అధికారులలో అన్యోన్య విరోధ ముంటుంది.

రాయి 11వపేజీలో



